



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

ఆంధ్రప్రదేశ్



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.


సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | శనివారం 22, ఫిబ్రవరి 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# 24న శ్రీశైలానికి గవర్నర్ రాక..

అక్షర విజేత, నంద్యాల



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈనెల 24వ తేదీన నంద్యాల జిల్లా శ్రీశైలంలో పర్యటించనున్నారు. శ్రీశైలంలో పర్యటించి భ్రమరాంబ మల్లికార్జున అమ్మవార్లను దర్శించుకోనన్నారు. ఈ మేరకు అధికారిక వర్గాలు షెడ్యూల్ ను ప్రకటించాయి. ఈ నెల 19 నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శ్రీశైలాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు.

-మిగతా2లో

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

అక్షర విజేత, హైదరాబాద్:



కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ అస్వస్థతకు గరయ్యారు. ఉదర సంబంధిత సమస్యల కారణంగా ఆమె గురువారం ఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రిలో చేరినట్లు ఆలస్యంగా తెలిసింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం సాయంత్రం ఆమెను ఇంటికి పంపిస్తామని ఆస్పత్రి

-మిగతా2లో

# దేశంలోనే అతి పెద్ద రన్‌వే రెడీ!

- రూ.153 కోట్లతో పనుల నిర్వహణ
- ఇక బోయింగ్, ఎయిర్ బస్ విమానాలకు అనుకూలం

అక్షర విజేత, తిరుపతి (రాయలసీమ)

దేశంలోనే అతిపెద్ద రన్‌వే సిద్ధమైంది. తిరుపతి విమానాశ్రయంలో రూ.153 కోట్లతో రన్ వే విస్తరణ పనులు నేటితో పూర్తయ్యాయి. దీంతో, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహణలో దేశంలోనే ఇదే పెద్ద రన్ వే గా నిలుస్తోంది.

2,285 మీటర్ల నుంచి 3810 మీటర్లకు జరిగిన విస్తరణతో ఇకపై బోయింగ్ 777 విమానాలు, ఎయిర్ బస్ 330 విమానాల రాకపోకలకు తిరుపతి విమానాశ్రయంలో వీలుకలగనున్నది. గత రెండు దశాబ్దాల మధ్య కాలంలో అంచలంచెలుగా ఎదుగుతూ అంతర్జాతీయ విమానాశ్రయం స్థాయికి చేరుకున్న తిరుపతి విమానాశ్రయంలో ఇటీవలే విస్తరణ పనులు మొదలయ్యాయి.

వివరాలు 2లో..



# శ్రీవారి ఆలయ పైకప్పు మరమ్మతులకు శ్రీకారం



అక్షర విజేత, తిరుపతి

తిరుమల శ్రీవారి ఆలయంలో లీకేజీల నివారణ కోసం టీటీడీ పనులు మొదలుపెట్టింది. ఆలయ ప్రాకారంలోని పలు మండపాలు, ఉప ఆలయాలు లడ్డూలు, అన్నప్రసాదాలు తయారు చేసే పొటు లు నిర్మాణం జరిగి వేల సంవత్సరాలు కావడంతో వాటి పైకప్పులో చాలా ప్రాంతాల్లో పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షం కురిసినప్పుడు నీరు లోనికి ప్రవేశిస్తోంది%ా

ప్రధానంగా పొటులో వర్షపు నీరు లీకేజీ వల్ల ప్రసాదాల తయారీలో ఏర్పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ క్రమంలో గతేడాది నవంబరు 18వ తేదీన జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో ఈ సమస్యపై చర్చించి చైర్మన్ బీఆర్ నాయుడు తీర్మానం చేశారు. లీకేజీల నివారణ అంశంలో అనుభవం కలిగిన టీవీఎస్


-మిగతా2లో




# మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలి

- సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి ప్రభుత్వ విధానాలు దోహదపడాలి.
- రీసైక్లింగ్ పై విస్తృత పరిశోధన జరగాలి.
- ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య

వివరాలు 4లో..



# చైనాలో కొత్త వైరస్..

- గబ్బిలాల్లో గుర్తించిన పరిశోధకులు
- జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి

వివరాలు 2లో..

# సఫారీలు సూపర్..!

- ఆరంభం అదుర్స్
- ఆఫ్ఘాన్ పై ఘన విజయం

వివరాలు 2లో..



# హైదరాబాద్‌లో 'గ్రేప్ ఫెస్టివల్'..

వివరాలు 4లో..



# దేశంలోనే అతి పెద్ద రన్‌వే రెడీ!

ఇందులోభాగంగా ప్రస్తుతం ఉన్న 2,285 మీటర్ల రన్ వేను విస్తరించడంతో పాటు పలు అనుబంధ సాంకేతిక వ్యవస్థల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.153 కోట్ల నిధులను కేటాయించింది. దశలవారీగా కొనసాగిన పనుల్లో భాగంగా ప్రస్తుతమున్న 2285 మీటర్ల పొడవు గల రన్‌వేను బలోపేతం కావడంతో పాటు, ఇరువైపులా వరుసగా 240 మీటర్లు, 1285 మీటర్లు మేరకు పొడిగింపు జరిగింది.

ఇందులో భాగంగానే ట్రాన్స్-ఇన్స్టాల్డ్ ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ (ఐఎల్ఎస్), కొత్త డాప్లర్ వెరీ హై ఫ్రీక్వెన్సీ ఓమ్ని రేంజ్ (డివీఒఆర్ ) డిస్టెన్స్ మెజరింగ్ ఎక్విప్మెంట్ (డిఎంఇ) కమిషనింగ్ పూర్తి అయింది. దీంతో ఇన్స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్ ( ఐఎల్ఎస్): థాలెస్ ఐ ఎల్ ఎస్, కేట్-1 రూ.4.4 కోట్ల అంచనా వ్యయంతో ట్రాన్స్-ఇన్స్టాల్ చేశారు దీని వల్ల కనీస దృశ్యమానత అవసరం 1500 మీటర్ల నుండి 700 మీటర్లకు తగ్గుతుంది.

అన్ని వాతావరణ పరిస్థితులలో విమానాలు సజావుగా దిగడానికి వీలుగా గ్లైడ్ యాంగిల్ కూడా 3.2 డిగ్రీల నుండి 3 డిగ్రీలకు తగ్గించగలరని విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాసరావు మన్నే తెలిపారు. ఈ పనులతో గరిష్ట విమానాల నిర్వహణ సామర్థ్యం రోజుకు 100 విమానాల నుంచి 200 విమానాలకు పెరుగుతుందన్నారు.

అన్ని ప్రాజెక్టులలో మొత్తం ఖర్చు రూ. 153.16 కోట్లు. కాగా కొత్తగా అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలు విమానాశ్రయ పనితీరును మెరుగుపరుస్తాయని చెప్పారు. రన్ వే పొడవును 3, 810 మీటర్లకు పెంచడంతో ఇకపై బోయింగ్ 777, ఎయిర్‌బస్ 330 వంటి విశాల విమానాలు తిరుపతి విమానాశ్రయంలో విజయవంతంగా దిగగలవు.

అన్నిటిని మించి దేశంలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న విమానాశ్రయాలలన్నిటిలో అతి పెద్ద రన్ వే కలిగిన విమానాశ్రయం గా తిరుపతి ఎయిర్ పోర్ట్ పేరొందడం చెప్పుకోదగిన విశేషం.

# హైదరాబాద్‌లో 'గ్రేప్ ఫెస్టివల్' ..



**అక్షర విజేత, హైదరాబాద్:**

రాజేంద్రనగర్ ద్రాక్ష పరిశోధన క్షేత్రంలో గ్రేప్ ఫెస్టివల్ కొనసాగుతోంది. సీజన్ ఆరంభం కాకముందే వచ్చేసిన వేసవి ఎండలు సైతం లెక్క చేయకుండా సందర్శకులు ఈ ద్రాక్ష మేళాకు తరలి వస్తున్నారు. జంట నగరాల నలుమూలల నుంచి ద్రాక్ష ప్రేమికులైన చిన్నారులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రత్యేకించి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి క్షేత్రం అంతా కలియ తిరుగుతూ పండ్ల రుచులు ఆస్వాదిస్తున్నారు. ఈనెల 19న ప్రారంభమైన ఫెస్టివల్ పది రోజుల పాటు కొనసాగనుంది.

ఈ ఏడాది దేశవ్యాప్తంగా ద్రాక్ష పంట మార్కెటింగ్ సీజన్ మొదలైన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో%ొ% ప్రత్యేకించి హైదరాబాద్ మహానగరంలో ఎక్కడ చూసినా కేవలం రెండు మూడు రకాల ద్రాక్ష పండ్లు మాత్రమే లభిస్తున్నాయి. ఈ పరిశోధన స్థానంలో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసి సాగు చేసిన వివిధ రకాల పండ్లు లభ్యమవుతున్నాయి. దాదాపు 65 రకాల ద్రాక్ష అందుబాటులో ఉండటంతో.. అవి స్వయంగా తెంపుకొని కొనుగోలు చేస్తూ సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారాంతపు సెలవుల్లో పెద్ద ఎత్తున నగరవాసులు ఈ గ్రేప్ ఫెస్టివల్ సందర్శించి సందడి చేస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

# గాజాలోకి మొబైల్ ఇండ్లు

## రఫా క్రాసింగ్‌ను దాటిన సహాయ ట్రక్కులు

**అక్షర విజేత,గాజా :**

ఇజ్రాయిల్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా సహాయ ట్రక్కులు గాజాలోకి ప్రవేశిస్తున్నాయి. అందులో భాగంగా 15 మొబైల్ ఇండ్లు తో కూడిన సహాయ ట్రక్కులు ఈజిప్ట్ నుంచి గాజాకు వస్తున్నాయని ఈజిప్ట్ మీడియా తెలిపింది. మొత్తంగా ఐదు ట్రక్కులు, బుల్డోజర్ ఈజిప్ట్ వైపు గల రాఫా క్రాసింగ్‌ను దాటి కరీం అబూ సలేం టెర్మినల్ వద్దకు వచ్చాయని, ఇక గాజాలోకి అనుమతించడమే తరువాయని ఈజిప్ట్ టెలివిజన్ చానెల్ అల్ కహెరా న్యూస్ తెలిపింది. కాగా గాజాలోని పాలస్తీనా అధికారుల నుండి దీనిపై వెంటనే ఎలాంటి సమాచారం అందలేదు. మరోవైపు గాజాలో పోలియో వ్యాక్సిన్ వేసేందుకు చర్యలు ప్రారంభం కావాల్సి వుంది. ఇప్పటికే పోషకాహారం లేక దుర్భర స్థితిలో వున్న చిన్నారులకు కేవలం ఇలా వ్యాక్సిన్లు అందిస్తే సరిపోదని, వారికి సమతుల ఆహారం అందించాల్సి వుందని సేవ్ ది చిల్డ్రన్ సంస్థ పేర్కొంది.

ఇజ్రాయిల్ దాడుల్లోనే వారు చనిపోయారు నాలుగు మృతదేహాల అప్పగింతహమాస్ తమ చెరలో వుండగా ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన నలుగురు బందీల మృతదేహాలను గురువారం అప్పగించింది. ఖాన్ యూనిస్ నగరంలో ఈ అప్పగింత కార్యక్రమం జరిగింది. షిరి, యార్డెన్ బీబాస్ వారి ఇద్దరు కుమారులను ఆనాడు హమస్ బందీలుగా తీసుకెళ్ళింది. అయితే వారిలో తండ్రిని గత కాల్పుల విరమణ సందర్భంగా విడుదల చేసింది. బందీలుగా వారిని అదుపులోకి తీసుకున్నపుడు పిల్లల వయస్సు అరియల్ (4), కిఫిర్ (9మాసాలు)గా వుంది. వీరు ముగ్గురు ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడిలోనే మరణించారని హమాస్ వెల్లడించింది. హమస్ బందీల్లో కిఫిర్ అత్యంత పిన్న వయస్కుడు. 2023 నవంబరులో హమాస్ ఈ మేరకు ప్రకటన చేసింది. అయితే ఈ మరణాలను ఇజ్రాయిల్ అధికారులు ధృవీకరించలేదు. చివరి నిముషంలో కూడా వారు మరణించారని అంగీకరించడానికి కొంతమంది తిరస్కరించారు. మొదటి కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా యార్డెన్ బీబాస్‌ను అప్పగించారు. ఇప్పుడు తల్లి, ఇద్దరు పిల్లలు సజీవంగా వారి కుటుంబ సభ్యులను కలుసుకోలేకపోయారని హమస్ వ్యాఖ్యానించింది. తమ వద్ద వుండగా వారిని అత్యంత మానవతా దృక్పథంతో చూసుకున్నామని కానీ ఇజ్రాయిల్ అటువంటి వారి గురించి ఆలోచించకుండా దాడులు జరిపి వారి ప్రాణాలను పొట్టనబెట్టుకుందిన హమాస్ విమర్శించింది.



# 24న శ్రీశైలానికి గవర్నర్ రాక..

ఈ నెల 24న సాయంత్రం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆరోజు రాత్రి భ్రమరాంబిక గెస్ట్ హౌస్ లో బసచేసి.. 25వ తేది ఉదయం 11 గంటలకు సున్నిపెంట హెలిపాడ్ నుంచి విజయవాడకు బయలుదేరి వెళ్లిపోతారు.

గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా, ఎస్పీ, దేవస్థానం ఈవోలు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అటవీ ప్రాంతం కావడంతో ఆయన రక్షణ కోసం ప్రత్యేక పోలీసు బెటాలియన్‌ను కూడా నియమించామని, జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆయన ఏర్పాట్లను ప్రత్యేకంగా చూస్తున్నారు.

# శ్రీవారి ఆలయ పైకప్పు మరమ్మతులకు శ్రీకారం

సంస్థతో ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఈ పనులన్నీ ఉచిత సర్వీస్ కింద చేసేందుకు ఆ సంస్థ అంగీకారం తెలిపింది. ఇందులో భాగంగా ఆ సంస్థకు చెందిన సిబ్బంది లీకేజీ నివారణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం పగుళ్లను గుర్తించి పూడ్చడంతో పాటు పెయింటింగ్ వేస్తున్నారు..

## చైనాలో కొత్త వైరస్..

**అక్షర విజేత, హైదరాబాద్:**

చైనాలో మరో కొత్త వైరస్ వెలుగులోకి వచ్చింది. గబ్బిలాలలో ఈ వైరస్‌ను గుర్తించిన పరిశోధకులు% ఇది కోవిడ్ తరహా వైరస్ అని నిర్ధారించారు. జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందుతుందని తేల్చారు.

గబ్బిలాల్లో గుర్తించిన ఈ వైరస్‌కు హెచ్‌కేయూ5-కోవ్-2గా పేరు పెట్టారు. ఇది కొవిడ్19కి కారణమైన సార్స్-కోవ్2 మాదిరిగా ఉందని పరిశోధనల్లో తేలింది.

ఈ వైరస్ మెర్బెకోవైరస్‌తో పాటు ప్రాణాంతక మెర్స్-కోవ్ ఉప రకానికి చెందినదిగా పరిశోధకులు తేల్చారు. దీనిని హెచ్‌కేయూ5 కరోనా వైరస్ సంతతికి చెందినదిగా వెల్లడించారు. ఈ వైరస్‌ను తొలుత హాంకాంగ్‌లోని జపనస్ పిపిస్ట్రెల్ రకం గబ్బిలాలలో గుర్తించారు. అయితే, ఈ వైరస్ ప్రభావం కొవిడ్‌తో పోల్చితే తక్కువేనని వెల్లడించారు.

# సఫారీలు సూపర్..!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఈరోజు జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు తమ తొలి మ్యాచ్‌లో అదిరే బోణీ కొట్టింది. కరాచీ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 107 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా.. ఆఫ్ఘనిస్థాన్ ముందు 316 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. తొలుత బ్యాటింగ్ లో దుమ్ము రేపిన సఫారీలు%ొ% ఆ తర్వాత బౌలింగ్ లోనూ బెంబేలెత్తించారు. ఫలితంగా భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్ 208 పరుగులకే కుప్పకూలింది.

అయితే, అఫ్గాన్ బ్యాటర్లలో రహ్మత్ షా (90) ఒంటరి పోరాటం చేసినా%ొ% ఫలితం లేకుండా పోయింది. రహమత్ షా మినహా మరే ఆటగాడు కనీసం 20 పరుగులు కూడా చేయకుండా పెవిలియన్ చేరాడు.

ఇక దక్షిణాఫ్రికా బౌలర్లలో కగిసో రబడ మూడు వికెట్లు తీయగా.. లుంగీ నిగిడి, వియాన్ ముల్డర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఇక మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్ తలో వికెట్ దక్కించుకున్నారు.

అంతకముందు తొలి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికా విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగింది. ఆ జట్టు ఓపెనర్ యువ ఆటగాడు రియాన్ రికెల్టన్ (103) తొలి వన్డే సెంచరీని సాధించాడు. ఆఫ్ఘాన్ బౌలర్లను సమర్ధవంతంగా ఎదుర్కుంటూ శతకొట్టాడు. ఇక కెప్టెన్ టెంబ బావుమా(58), రాస్సీ వాన్ డెర్ డుసెన్ (52) లు హాఫ్ సెంచరీలతో చెలరేగారు. ఆఖరి ఓవర్లలో ఐడెన్ మార్క్రామ్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్ 52 నాటౌట్), వియాన్ ముల్డర్ (6 బంతుల్లో 12 ఒక పోరు, సిక్స్) బౌండరీలతో బెంబేలెత్తించారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 315 పరుగులు సాధించింది.

కాగా, ఈ టోర్నీలో భాగంగా రేపు (శనివారం - ఫిబ్రవరి 22న) ఆస్ట్రేలియా -ఇంగ్లండ్ జట్లు (గ్రూప్ బీ) తలపడనున్నాయి.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

బోర్డు మేనేజ్‌మెంట్ చైర్మన్ డాక్టర్ అజయ్ స్వరూప్ వెల్లడించారు. ప్రస్తుతం ఆమె గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ నిపుణుల సంరక్షణలో ఉన్నారు. ఆమెకు కొన్ని ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిసింది. సోనియాకు గత డిసెంబరులో 78 ఏళ్లు నిండాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోనియా చివరిసారి ఫిబ్రవరి 13న బహిరంగంగా కనిపించారు.

# నుమాయిష్‌లో... 247 మంది నిందితులు

**అక్షర విజేత, హైదరాబాద్:**

నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్-2025) జనవరి 3 నుంచి ఫిబ్రవరి 17 వరకు దాదాపు 45రోజుల పాటు జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ సమయంలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 247 మంది నిందితులను 'షీ టీమ్స్' పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు మహిళల భద్రత డీసీపీ తెలిపారు. నుమాయిష్‌లో మొత్తంగా 37 కేసుల్లో చట్టపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఇద్దరు నిందితులకు 2 రోజుల జైలు శిక్ష, 33 మందికి రూ.1,050 చొప్పున జరిమానా విధించినట్టు వెల్లడించారు. నిందితుల్లో 190 మందిని హెచ్చరికతో వదిలిపెట్టామని పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 20 కేసులు విచారణ స్థాయిలో ఉన్నాయన్నారు. పట్టుబడ్డ 247 మందిలో 223 మంది పెద్దవారు, 24 మంది మైనర్లు ఉన్నారని డీసీపీ చెప్పారు. ఈ మేరకు పోలీసు శాఖ ప్రకటన విడుదల చేసింది.



# ఉదయగిరి టీడీపీలో అంతర్గత కుమ్ములాట..




**అక్షర విజేత ఉదయగిరి..**

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి సొంత పార్టీ నుంచి అంతర్గత పోరు తారస్థాయికి చేరింది. మాజీ ఎంఎల్ఏ బొల్లినేని రామారావు మొదటి నుండి అసంతృప్తి వ్యక్తం చేస్తువ్వుండటం అందరికీ విదితమే.. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అంటి ముట్టనట్టూ వ్యవహరించారు... ఇటీవలి కాలంలో కాస్త స్తబ్దు గా వున్న రామారావు గత కొన్ని వారాలుగా ఎంఎల్ఏ కాకర్ల సురేష్ కి వ్యతిరేకంగా పావులు కదుపుతు తన పాత పరిచయాలతో ఎంఎల్ఏ చేసే ప్రతి పనిని నిశితంగా గమనిస్తూ అవకాశం దొరికినపుడు ఎంఎల్ఏ కి వ్యతిరేకంగా తన అనుచరులచే మీడియాకి లీకులు ఇవ్వడం జరుగుతుంది... ఇటీవల అగ్రిగోల్డ్ భూములలో ఉన్న జామాయిల్ నరికి తరలించడం వెనుక ఎంఎల్ఏ కాకర్ల అనుచరుల పాత్ర ఉందని వెలుగులోకి రావడం వెనుక బొల్లినేని పాత్ర ఉందని సొంత పార్టీ నేతలే చెవులు కొరుక్కోవడం విశేషం... తాజాగా ఉదయగిరిలో ఎంఎల్ఏ ఫ్లెక్సీలు చింపేయటం మరోమారు చర్చనీయాంశం అయింది... రాబోయే కాలంలో అధికార పార్టీ లో అంతర్గత కుమ్ములాటలు మరింత ఎక్కువ అవుతాయ లేక అధిష్టానం సద్దుమనిగేలా చేస్తూ%శీ%దా అన్నది తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు..

# సమస్యలు ఉంటే కాల్ చేయండి

**అక్షర విజేత కుప్పం**



కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డ్రైనేజీ కాలువల శుభ్రం, తాగునీటి సరఫరా, సమస్యలు ఉంటే తనకు ఈ నెంబర్ కు 9849901049 కాల్ చేయాలని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని కుప్పం కమిషనర్ తెలిపారు.

# కెఎల్‌యులో సిపిఆర్‌పైన ప్రథమ చికిత్స శిక్షణ.

**కెఎల్ యు లో సిపిఆర్ పైన ప్రథమ చికిత్స శిక్షణలో పాల్గొన్న ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యుల బృందం, కెఎల్‌యు సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ తదితరులు.**
**సిపిఆర్ చేయడంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యుల బృందం.**




**అక్షర విజేత వడ్డేశ్వరం....!**

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో గుండె పోటుకు గురయిన వారికి అత్యవసర సమయంలో చేయవలసిన సిపిఆర్ ప్రథమ చికిత్స గురించి విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని స్మార్ట్ విలేజ్ రివల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యుల భాగస్వామ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వర్శిటీలోని సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్ తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని సిపిఆర్ పైన అవగాహన పెంచుకున్నారు. ఎయిమ్స్ హాస్పిటల్ సిబ్బంది సి పి ఆర్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే పద్ధతుల గురించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యులుడాక్టర్ రాకేశ్ మాట్లాడుతూ సిపిఆర్ ప్రాణాలను రక్షిస్తుంది న్నారు. సిపిఆర్ పైన ప్రజల్లో అవగాహనను వ్యాప్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా వారు సిపిఆర్ యొక్క నినాదాన్ని చెప్తూ తీసుకొచ్చిన బొమ్మ ను చూపెడుతూ ఆకస్మిక గుండె సంబంధిత సమస్యలు మనకు వస్తే ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, రాక ముందు వచ్చిన తర్వాత తీసుకో వలసిన జాగ్రత్తలు పైన అవగాహన కల్పించారు. సాక్ డైరెక్టర్, సాయి విజయ్ మాట్లాడుతూ సిపిఆర్ యొక్క ప్రాముఖ్యతను, ప్రాణాలను కాపాడే దాని సామర్థ్యాన్ని స్త్రీ పురుష, బేధం లేకుండా అందరూ దీనిని తెలుసుకొని ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించే శిక్షణను తీసుకొని అత్యవసర పరిస్థితుల్లో గుండె పోటు వచ్చిన వ్యక్తులను కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, విద్యార్ది సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్,సాక్ డైరెక్టర్ పి సాయి విజయ్, ఎయిమ్స్ ఆస్పత్రి వైద్యుల బృంద సభ్యులు, సాక్ కో ఆర్డినేటర్ లు పి. వి. సత్యనారాయణ, శివ కృష్ణ, రాంబాబు, వికాస్, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.



# గౌతమన్న ఆశయ సాధనకు కృషి చేస్తా

**మాజీ ఎమ్మెల్యే మేకపాటి**





**అక్షరవిజేత ఆత్మకూరు**

ఘనంగా దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి తృతియ వర్ధంతి వేడుకలు

గౌతమ్ రెడ్డికి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలుదివంగత మంత్రి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో శ్రమించారని, వ్యవసాయ పరంగా, పారిశ్రామికంగా అన్నింటా నియోజకవర్గాన్ని ముందుస్థానంలో నిలిపేలా కృషి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాబివృద్ధికి కృషి చేస్తానని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తృతియ వర్ధంతిని నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గౌతమ్ రెడ్డి చిత్రపటం వద్ద కుటుంబసభ్యులు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి దంపతులు, ఉదయగిరి వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి, అభినవ్ రెడ్డి నివాళులు అర్పించారు.తృతీయ వర్ధంతి వేడుకల్లో మాజీ మంత్రులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దెల గురుమూర్తి, మాజీ టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొని గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలతో పాటు జిల్లా నలుమూలల నుండి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు భారీగా తరలించి గౌతమ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. 8 సంవత్సరాల రాజకీయ జీవితంలో నూరేళ్ల ఖ్యాతిని సంపాదించుకున్న వ్యక్తి గౌతమ్ రెడ్డి అని పలువురు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గౌతమ్ రెడ్డి మరణం తమ కుటుంబంలో అత్యంత విషాధకర సంఘటన ఘటన అని, ప్రజాసేవ చేస్తూ రాజకీయంగా మంచి పేరు తెచ్చుకుంటున్న సమయంలో ఆయన మా అందరి నుంచి దూరమయ్యారని గుర్తు చేశారు.పలు శాఖల మంత్రిగా ఆయన మూడేళ్ల పాటు పదవి నిర్వహించిన సమయంలో రెండు సంవత్సరాల పాటు కరోనా ప్రపంచాన్నే నిలిపివేసిందని, ఒక్క సంవత్సరం మంత్రిగా చేసిన పనులు మరో 30 సంవత్సరాల పాటు ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకునేలా పారిశ్రామికాభివృద్ధికి చేశారని పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో కూడా ప్రణాళికాతో కూడిన అభివృద్ధికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధికి గౌతమన్న కోరుకున్న దానికంటే రెండితల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా అందరివాడిగా, నిస్పక్షపాతిగా, మచ్చలేని నేతగా ఎదిగారని, ఆయన ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు అందచేసిన సేవలను ఎవరు మర్చిపోలేరని అన్నారు. జిల్లాలోనే ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఒక రోల్ మోడల్ గా ఉంచుదామని ఆయన అనుకున్నారని, ఆయన అనుకున్న అభివృద్ధిని తప్పక చేసి చూపిస్తామని పేర్కొన్నారు.





# పేదల నివాస గృహాలను కూల్చాలనుకోవడం దుర్మార్గం

- **పేదలపై ప్రభుత్వం జులుం ప్రదర్శిస్తే ఎర్రజెండా చూస్తూ ఊరుకోదు**
- **రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన సిపిఐ**




**అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ నియోజకవర్గంలోని నిరుపేద ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం. మైనార్టీ. వర్గాలకు చెందిన ప్రజలు నిలువ నీడలేని స్థితిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలోని ప్రభుత్వ భూముల నందు వేలాది మంది నిరాశ్రయులు నివాస గృహాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తునారని అక్కడి ప్రజలకు ప్రభుత్వం తరపున మౌలిక సదుపాయాలైన నీరు. కరెంటు. రోడ్లు. సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడమే కాక అభాగ్యులు అయిన ప్రజలపై ప్రభుత్వం దౌర్జన్యంగా నివాస గృహాలను యంత్రాలతో కూల్చాలని ఆలోచించడం కుయుక్తులు పడటం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని ప్రజల మద్దతుతో గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడం అన్యాయం అని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్. పేర్కొన్నారు.

సి. కొత్తపల్లి రెవెన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 1 నుండి 90 వరకు జరిగినటువంటి భూ ఆక్రమణలపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంచాలని ఈ భూముల నందు వ్యాపారం చేసే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శిపీ బాలు. ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగా వెంకటరమణ. గూడూరు పెంచలయ్య. కేశవ. పొంగూరు నాగరాజు. కలసపాడు మండల కార్యదర్శి సునీల్. ఈ రిలే నిరాహార దీక్షల నందు 1.ఎస్ చిన్న మల్లేష్. 2.సి .రవి,

.(3) జి . రామయ్య .(4) వై . వెంకటసుబ్బయ్య. (5) పి . చెన్నయ్య.(6) యూ . శ్రీరాములు .(7) ఎస్ .రామ సుబ్బయ్య (8) పి . చిన్న రామయ్య.(9) ఎస్ . రంగయ్య (10) పి . పాలకొండయ్య (11) ఎస్ భాను (12) ఎస్ . స్వాతి

.(13) జి . వరలక్ష్మి (14) కే . శ్రీదేవి .(15) టీ .సుజాత (16) వై . జయమ్మ (17) జి . సుమతి .(18) ఎన్ ఆశా ,(19) బి బాలనాగమ్మ (20) ఎస్ నాగమ్మ. అను వారు రిలే నిరాహార దీక్షలునందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు ఉప్పలపాటి సలోమి.



# మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలి




**సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి ప్రభుత్వ విధానాలు దోహదపడాలి.**
**రీసైక్లింగ్ పై విస్తృత పరిశోధన జరగాలి.**
**ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య.**
**మానవ కార్యకలాపాల యొక్క ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ అంశాలను కలిపి ఆచరణీయమైన పథకాలను నిర్వచించడమే స్థిరమైన అభివృద్ధి లక్ష్యం అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య**



అక్షర విజేత మంగళగిరి...,

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి అవలంబించాల్సిన సుస్థిర విధానాలు అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు శుక్రవారం వర్సిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో ప్రారంభమైంది. ప్రారంభ సదస్సుకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య మాట్లాడుతూ మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలని అన్నారు. కాలుష్య నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. వస్తువులను పునర్ వినియోగించుకోవడం అనేది భారత జీవన విధానం గా ఉండేదని, తిరిగి దానిని మళ్లీ కొనసాగించాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందన్నారు. విశ్వవిద్యాలయాల్లో రీసైక్లింగ్ అంశంపై విస్తృత స్థాయిలో పరిశోధనలు చేపట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పర్యావరణ పాలసీలు దేశ ఆర్థిక సమాజాభివృద్ధికి దోహద పడాలన్నారు. ఆహార సంక్షోభం సమయంలో హరిత విప్లవం ద్వారా ఆహార ఉత్పత్తుల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి అన్నారు. అయితే అధిక దిగుబడులను సాధించేందుకు రసాయన ఎరువులను వినియోగించుట ద్వారానే అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అన్నారు. ప్రధానంగా రసాయనాలు వాడకం వల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి సాధించినప్పటికీ, సుస్థిరత తోనే సమ సమాజ స్థాపన జరుగుతుందని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సామాజ అభివృద్ధికి అనుసరించాల్సిన సుస్థిర సామాజిక అభివృద్ధి వ్యూహాలను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా సుస్థిర అభివృద్ధికి కావలసిన పలు నూతన పథకాలను ప్రవేశపెట్టారని సూచించారు. పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం మరియు సేంద్రీయ వ్యవసాయానికి అంకితం చేయవలసిన ప్రాంతంలో మరింత పెరుగుదలను అందించడం జరగాలన్నారు. ఉద్గారాలను మరియు ఆరోగ్యం మరియు పర్యావరణంపై ప్రభావాలను తగ్గించడానికి ఇంటెన్సివ్ వ్యవసాయ వ్యవస్థపై జోక్యం చేసుకోవడం అవసరం అని సూచించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ పర్యావరణ విభాగం డీన్ డాక్టర్ కే రాజేంద్రన్ కీలక ఉపన్యాసం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న కాలుష్య నివారణకు అనుసరిస్తున్న పద్ధతులలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్ ప్రయోజనకరంగా ఉన్నాయి అన్నారు. పరిశ్రమలలో వ్యర్థాలను తొలగించేందుకు అనుగుణంగా సాంకేతికతను వినియోగించాలని సూచించారు. వర్సిటీ రెక్టర్ ఆచార్య రత్న శీలామణి మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరుగుతుంది అన్నారు. వర్సిటీ రిజిస్టర్ ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూ భవిష్యత్ తరాల అవసరాలను తీర్చే అవకాశాన్ని రాజీ పడకుండా ప్రస్తుత తరం అవసరాలను తీర్చే ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిలో కొనసాగడం జరగాలన్నారు. జాతీయ సదస్సు డైరెక్టర్ ఆచార్య పి బ్రహ్మాజీరావు సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. అందులో భాగంగా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర మరియు రెండు తెలుగు రాష్ట్రాల నుండి 40 మంది పర్యావరణ నిపుణులు, అధ్యాపకులు, పరిశోధకులు హాజరై తమ పరిశోధన పత్రాలు సమర్పించారన్నారు. సదస్సులో చేపట్టిన తీర్మానాలను యూజీసీ మరియు ప్రభుత్వాలకు పంపిస్తామన్నారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్యకే వీరయ్య, పర్యావరణ విభాగం విభాగపతి ఆచార్య ఏవీవి ఎస్ స్వామి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పర్యావరణ విభాగ అధ్యాపకులు డాక్టర్ వి సుభాషిని, డాక్టర్ కె. శశిధర్, భారతి దాసన్ యూనివర్సిటీ అధ్యాపకులు ప్రొఫెసర్ వెంకటాచలం, మహారాష్ట్ర పెర్గో సన్ కళాశాల అధ్యాపకులు తన్వి యోగేష్ భరద్వాజ్, అమీర్ ముల్లా, ఆశిష్, మానవనురుల అభివృద్ధి విభాగ అధ్యాపకులు ఆచార్య తులసీదాస్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక ఇంజినీర్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

**భారత భాగ్య విధాత డాక్టర్ అంబేద్కర్**
**దేశ భవిష్యత్తును రాజ్యాంగం రూపొందించిన గొప్ప మేధావి**
**రాజకీయ ఆర్థిక సామాజిక అభివృద్ధే దేశాభివృద్ధి**
**అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంటా చక్రపాణి వెల్లడి**





అక్షర విజేత మంగళగిరి...!

భారతదేశ సామాజిక ఇంజనీర్ గా,దేశానికి దశా, దిశా చూపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా కీర్తించబడుతున్నారని తద్వారా భారత భాగ్య విధాతగా ఆయనను నేటి సమాజం కొనియాడుతుందని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంటా చక్రపాణి అన్నారు.
ఆచార్య,నాగార్జున.విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ విజన్ ఇంటర్ ప్లే ఆఫ్ సోషియో, పొలిటికల్, ఎకనామిక్ ఫ్యాక్టర్స్ ఇన్ ఇండియా అనే అంశంపై రెండు రోజుల యూజీసీ జాతీయ సదస్సు ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమానికి వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం. సురేష్ కుమార్ అధ్యక్ష కోపన్యాసం చేశారు. కీలక ఉపన్యాసకులుగా పాల్గొన్న ఆచార్య గంటా చక్రపాణి మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థికంగా గాని, సామాజికంగా గాని, రాజకీయంగా గాని పతనావస్థకు చేరుకున్న సంఘటనలు మనం నిరంతరం చూస్తూనే ఉన్నామన్నారు. కానీ భారతదేశం అటువంటి సంక్షోభాలకు దూరంగా ఉందని గుర్తు చేశారు. దీనికి ప్రధాన కారణం ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అన్నారు. రాజ్యాంగానికి ఎక్స్పైరీ డేట్ ఉండదని అందులో సవరణలు మాత్రమే ఉంటాయని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం అనేది ప్రోగ్రెసివ్ డెవలప్మెంట్ ప్రాజెక్టుగా ఆయన అభివర్ణించారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళుతున్న అంబేద్కర్ చైర్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. భారత దేశంలో అంబేద్కర్ ఐడియాలజిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు భారత ప్రభుత్వం ఇటువంటి అధ్యయన కేంద్రాల ద్వారా అందరికీ అంబేద్కర్ ఆశయాలు తెలియచెప్తుందని వివరించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ విలువలు మణిపూర్ ఘటనలు ఎన్ని జరిగిన న్యాయవ్యవస్థ దానిని అడ్డుకున్నట్లు గుర్తు చేశారు. భారతదేశంలో ఆయన చిన్నతనం నుంచి ఎదుర్కొన్న కుల వివక్ష, సామాజిక అన్యాయం, అసమానతలు, అంటరానితనం వంటివి క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత రాజ్యాంగానికి ఒక మార్గాన్ని చూపారని వివరించారు. భారత రాజ్యాంగం అంటే పవిత్రంగా చూసుకునే స్వరూప స్వభావాల నిఘంటుగా వివరించారు. ప్రపంచంలో ఉన్న మూడు ప్రఖ్యాత సంస్థలు అంబేద్కర్ ను విజ్ఞాన భాండాగారంగా అభివర్ణించాయని గుర్తు చేశారు. ఆయన అమెరికాలో ఉన్నప్పుడు నల్లజాతీయులు స్వేచ్ఛ కోసం చేసిన పోరాటాన్ని పూర్తిగా అధ్యయనం చేశాడన్నారు. అలాగే ఫ్రెంచ్ విప్లవం, బౌద్ధం నుంచి సేకరించిన సంఘటనల సమూహారంగా రాజ్యాంగాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఆయన చదువుకునే రోజుల్లోనే భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక వ్యవస్థలను క్షుణ్ణంగా అధ్యయం చేసే విద్యను అభ్యసించి ఆ రోజుల్లోనే ప్రాబ్లం ఆఫ్ రూపీ అనే పుస్తకాన్ని రాసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు మార్గం చూపారని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ న్యాయశాఖ మంత్రిగా పనిచేస్తున్న రోజుల్లో అనేక చట్టాలను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన ఒక సోషల్ ఇంజనీర్ గా గంటా చక్రపాణి పేర్కొన్నారు.

గౌరవం లేని కులంలో పుట్టిన వ్యక్తి దేశానికి గౌరవం తెచ్చారని అన్నారు.

సామాజికంగా ప్రతి ఒక్కరు సమానత్వం కలిగి ఉండాలని ఆకాంక్షించి అందరికీ సమానత్వం చూపేలా ఓటు హక్కు కల్పించిన ఘనత అంబేద్కర్ కు దక్కుతుందన్నారు. బౌద్ధం నుంచి ఆయన ఆకాంక్షించిన విధంగా ఇతర వ్యక్తులను సోదరభావంతో చూడాలని ప్రతి ఒక్కరు సమానత్వం పాటించాలని ఆదేశించారని దానినే రాజ్యాంగంలో రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. భారతదేశానికి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అంబేద్కర్ చేసిన సేవలు దేశాన్ని ప్రపంచ దేశాల ముంగిట దేశ కీర్తిని ఇనుమడింపజేసేలా ఉన్నాయని వివరించారు అయితే నేడు అంబేద్కర్ పై వస్తున్న అన్ని సామాజిక అంశాలను ప్రతి ఒక్కరు అధ్యయనం చేసి సామాజిక న్యాయాన్ని , ఆయన ఆశించిన సమానత్వాన్ని దేశంలో అమలు జరిగేలా నేటి యువత చొరవ చూపాల్సిన బాధ్యతను తీసుకోవాలని గంటా చక్రపాణి పిలుపునిచ్చారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎ.ఎన్.యు. తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కే. గంగాధరరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం చాలా గొప్పదన్నారు. ఆ రాజ్యాంగం ద్వారా భారతదేశ కీర్తి కొనియాడ బడుతుందన్నారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ప్రతి ఒక్కరు సమానత్వం సాధించినపుడే భారత రాజ్యాంగానికి విలువ ఉంటుందని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రెక్టర్ ఆచార్య కె.రత్న షీలా మణి మాట్లాడ%ౌ






# రాష్ట్రస్థాయి పోటీలను టెన్ని కోయిట్ పోటీలను ప్రారంభించిన డీఈవో వాసుదేవరావు





గోపాలపురం, అక్షర విజేత,

మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న "42వ రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్" పోటీలను ప్రధానోపాధ్యాయులు శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి అధ్యక్షతన జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు ప్రారంభించారు.. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ తక్కువ గ్రౌండ్ లో తక్కువ ఖర్చుతో క్రీడాకారులు అను వుగా అభివృద్ధి చేశారు, క్రీడాకారులు ఆర్థికంగా ఉద్యోగలు పొందటానికి ఇది ఒక చక్కటి సువర్ణ అవకాశమని అన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల మక్కువ చూపించాలని, క్రీడలు ఆడితే వ్యాధులు దూరం అవుతాయని, ఆరోగ్యం అంతగా జీవించవచ్చునని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, క్రీడా మైదానాలే ఆధునిక క్రీడా ప్రాంగణాలని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతమైన, క్రీడా మైదానమని, ప్రతిభకు ఏది అడ్డు కాకూడదని అన్నారు. క్రీడాకారులకు తగిన ఏర్పాట్లను చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. 13 జిల్లాల క్రీడాకారులకు శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏ. మహేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి చంద్రశేఖర్, రవీంద్ర, సెక్రటరీ కె ఎన్ వి. సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ఎ. వెంకటేశ్వరరావు, రామకృష్ణారాజు, ఎం. లక్ష్మణరావు, మునీశ్వరరావు, రమేష్, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 24న చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి!



అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(తాడేపల్లిగూడెం)

భవననిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ 24 న తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు.

గోదావరి గ్రామీణ భవననిర్మాణ కార్మిక సంఘం సమావేశం సిపాయిపేటలోని సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు గంధం సత్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. గంధం సత్యనారాయణ మాట్లాడుతూ ఐదేళ్లుగా సంక్షేమ బోర్డులో దరఖాస్తులన్నీ పెండింగులో ఉండిపోవడంతో కార్మికులు నిరాశ చెందుతున్నారని , బోర్డులో కొత్తగా నమోదు కావడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారనీ, ప్రభుత్వం ఈ విషయంలో జాప్యం చేయకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్మికుల ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఎన్నికల్లో కార్మికవర్గానికి ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు లోని వివిధ సంక్షేమ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు విషయంలో ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుండటంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన యూనియన్ నాయకులు కోడె సాయిబాలాజీ , పాలూరి సుబ్రహ్మణ్యం , కంకిపాటి రాజు, మంచాల ఏసు, తొంటా నాగరాజు, శీలిరాజు, కోట దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# ఘనంగా మంత్రాలయం టిడిపి పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. జన్మదిన వేడుకలు

## జన్మదిన సందర్భంగా 150 మందికి పైగా రక్తదానం అందించి అభిమానాన్ని చాటుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు





అక్షరవిజేత, మంత్రాలయం :

మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి. జన్మదిన వేడుకలు సొంత గ్రామమైన మాధవరంలో అంగరంగ వైభవంగా జరిగాయి. మంత్రాలయం నియోజకవర్గం లో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రాలయం ఇంచార్జ్ కార్యాలయంకు చేరుకొని జన్మదిన వేడుకలను తెలియచేస్తూ పూలమాల శాలువాలతో ఘనంగా జన్మదిన వేడుకలు తెలియచేసి అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 250 మందికి పైగా రక్తదానం అందించి రాఘవేంద్ర రెడ్డి పైన తమ అభిమానాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాతృ భాషా దినోత్సవం



అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(తాడేపల్లిగూడెం)

సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంలోనూ సామాజిక ఐక్యతను మాతృభాషల ప్రాముఖ్యత ఉందని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ టి అశోక్ అన్నారు. మాతృభాష దినోత్సవ సందర్భంగా క్యాంపస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భాషా పరిరక్షణ సమాజంలో బహు భాషా వాదాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బోధ నేతర సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి



అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:(తాడేపల్లి గూడెం)

ఉపాధి హామీ పనులు వేగాంతంగా జరిగేలా క్షేత్ర సహాయ సిబ్బంది ఉపాధి హామీ పథకం లో జిల్లాను ప్రధమ స్థానంలో నిలపాలని ద్వామ పిడి కేజీ అప్పారావు కోరారు. స్థానిక మండల పరిష త్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆయన క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ఒకపక్క కూలీలకు నూరు శాతం పని కల్పిస్తూ మరోపక్క గ్రామాభివృద్ధి చేసే విధంగా ఉపాధి హామీ పనులు ఉండాలన్నారు. ఇప్పటికే పలు సిసి రోడ్లు గోకులం షెడ్లు నిర్మాణం చేశామని రాబోయే రోజుల్లో మరింత వేగవంతంగా ప్రభుత్వ పథకాలు అమలయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. తోలుత మండలంలోని నవాబ్ పాలెం కృష్ణం పాలెం గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కూలీలకు కనీస వేతనం 300 రూపాయలు ఇండియాల ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు మద్దుకూరి గంగాభవాని, ధనరాజ్, బేతపూడి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు ఆడప ప్రసాద్, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేష్, ఇన్చార్జి ఏ పి డి ప్రసాద్ పాల్గొన్నారు.

# కుప్పం పబ్లిక్ స్కూల్‌లో వార్షికోత్సవ సంబరాలు



అక్షర విజేత కుప్పం

కుప్పం పబ్లిక్ స్కూల్ లో వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్ఫూర్తిదాయక వక్త పొన్ను స్వామి విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని తెలిపారు. దక్షిణాది సినిమా నటుడు, వినోదాత్మక వేదిక ప్రదర్శకులు రోబో గణేష్ ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో బిసియన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ నాగరాజ్, కుప్పం పబ్లిక్ స్కూల్ చైర్ పర్సన్ శాంతా నాగరాజ్, వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సీఈఓ సాగర్ రాజ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బాబు, పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ దమయంతి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక తరలింపు పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి సిపిఎం పార్టీ డిమాండ్



అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం లో తుంగభద్ర నదిలో నుంచి అక్రమ ఇసుక తరలిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషించడం సరైనది కాదని సిపిఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్ జయరాజు అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగభద్ర నదిలో నుంచి చాలా వరకు రాజకీయ నాయకుల అండ దండాలతో ఇసుక ఆక్రమణ జరుగుతుంది. అని వారన్నారు నది లో ఇసుక అంతా ఇసుక బకాసురులు. బొక్కేస్తుంటే నదిలో భూగర్భ జలాలు ఇంకిపోయే పరిస్థితి ఉంది ఇప్పటికే ఈ మండలంలో త్రాగడానికి నీళ్లు లేక ప్రతి గ్రామంలో పది రూపాయల నుంచి ?20 రూ. వరకు పెట్టి నీళ్లు కొనుక్కొని తాగుతున్నారు నదిలో భూగర్భ జలాలు ఇంకిపోతే ప్రజల పరిస్థితి ఏ రూపంలో ఉంటుందో ఒక్కసారి ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు సంబంధిత అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆలోచించుకోవాలని సిపిఎం పార్టీగా తెలియజేస్తున్నాం ప్రభుత్వము ఏదైతే రీచులు ఏర్పాటు చేసిందో ఆ ఇసుక రీచులు దగ్గరనుంచి ఇసుకను కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇసుక బకాసుర్ల భరతం పడతామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో పాల్గొన్నవారు. కెవిపిఎస్ నాయకులు చెట్నహళ్లి దానియేలు. సిపిఎం పార్టీ కార్యకర్తలు. రాజు. సురేష్. అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## సరైన అనుమతులు లేని ఎడుస్పేస్ స్కూల్ ని సిజ్ చేయాలి



### ఏంఈఓకి వినతిపత్రం అందచేసిన ఆర్పీఎస్ఎఫ్,ఆర్యూఎస్ఎఫ్ నాయకులు

అక్షర విజేత మంత్రాలయం కౌతాళం

కౌతాళం మండలంలో సరైన అనుమతులు లేని ఎడుస్పేస్ స్కూల్ ని సిజ్ చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, ఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్ లు స్థానిక ఏం ఈ ఓ కార్యాలయం లో ఇంచార్జి ఏం ఈ ఓ రామాంజినేయులు కి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో అత్యంత వెనపడిన కౌతాళం మండలం లో వలసలు, కరువు లతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఇక్కడ ఒక ప్రైవేట్ స్కూల్ అయినా ఎడుస్పేస్ లో మాత్రం విద్యార్థులు తల్లితండ్రులు నుంచి విచ్చలవిడిగా వేలకు వేలు ఫిజులు వసూలు చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారు. అలాగే ఎడుస్పేస్ స్కూల్ కీ ప్రభుత్వం నుంచి ఫైర్, పొల్యూషన్, సౌండ్, బస్ ఫిట్నెస్ వంటి సరైన అనుమతులు లేకుండా నే పాఠశాలలో నిర్వస్తున్నారు అని, విద్యార్థుల ను ఇరుకు గదిలో రేకులు షెడ్లు క్రింద కూర్చోబెట్టడం వల్ల వేడి కీ విద్యార్థుల ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు,ముఖ్యంగా క్వాలిఫైడ్ టీచర్స్ లేక విద్యార్థులు ను మోసం చేస్తున్నారు అని ఆరోపించారు.అనంతరం సానుకూలంగా స్పందించిన ఏం ఈ ఓ ఎడుస్పేస్ స్కూల్ పై తగిన చర్యలు తీసుకుంటాము వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు సూర్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వర్గీకరణను అమలు వేగవంతం చేయాలి నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ డిమాండ్



అక్షర విజేత ఎమ్మిగనూరు

నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉప వర్గీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పించింది కాబట్టి కోటాల్లో సబ్ కోట తప్పు కాదని సుప్రీంకోర్టు తెలియజేయడమైనది. వర్గీకరణకు అనుకూలమని ఇప్పటికే కోర్టుకు తెలిపిన కేంద్రం ఇంతవరకు చాలా రాష్ట్రాలలో కూడా వర్గీకరణ అమలు చేయలేకపోతోంది. కాబట్టి కేంద్రం కూడా చొరవ తీసుకొని ఉప వర్గీకరణకు ఆయా రాష్ట్రాలు ముందడుగు వేసేలా చర్యలు చేపట్టాలని అలాగే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఎస్సీ వర్గీకరణ కు ఇచ్చిన హామీని రాబోయే అసెంబ్లీ సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టి వెంటనే అమలు చేసే దిశగా అడుగులు వేయాలని నాయకులు కోరారు. అలాగే డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు మార్చిలో తీపి కబురు అందించి అదే నోటిఫికేషన్ లో ఉప వర్గీకరణ రిజర్వేషన్ ను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కలగొట్ల యేసు రాజు సంజన్న రాజు సుంకన్న లు పాల్గొన్నారు.

## మడ్రి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం మండల కేంద్రంలోని రామచంద్ర నగర్ లో సీఎస్ఐ చర్చి ముందు లైన్ లో మడ్రి ప్రమీలమ్మ, అబ్రహం దంపతులు నూతన నిర్మించిన గృహా ప్రవేశ కార్యక్రమానికి మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు.... వీరితో పాటు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి.భీమారెడ్డి, దశరథ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , ఉప సర్పంచ్ హెూటల్ పరమేష్ స్వామి, జనార్ధన్ రెడ్డి లు హాజరయ్యారు. వీరికి అబ్రహం సోదరులు శాలువ కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అంతకు ముందు నాయకులు కయ్యూన్, ప్రభుదాస్, రాజు, యేబు, మా రెప్ప, సల్మాన్, మా రెప్ప, ఆనంద్, శాంతరాజు ఆధ్వర్యంలో డ్రమ్స్ మోతల మధ్య పూల వర్షం కురిపిస్తు, బాణ సంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు.



## యువత తమ భవిష్యత్..రాష్ట్రం గురించి ఆలోచించే నాయకుడికి అండగా నిలవాలి, తాత్కాలిక ప్రయోజనాలు.. భావోద్వేగాలకు అతీతంగా కూటమి ప్రభుత్వాన్ని ఆదరించాలి : మాజీమంత్రి ప్రత్తిపాటి

అక్షర విజేత చిలకలూరిపేట

విద్యార్థి దశనుంచే ప్రతిఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని, జాతీయ.. అంతర్జాతీయ పరిస్థితులపై పట్టు పెంచుకోవాలని, అప్పుడే యువతకు తమచుట్టూ ఉండే సమాజం.. తమ రాష్ట్ర పరిస్థితులపై అవగాహన ఉంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలో పలు విద్యాసంస్థల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న తరుణంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులతో వరుస సమావేశాలు నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. విద్యాభ్యాసం ముగిసిన తర్వాతే అసలైన జీవితం ఆరంభమవుతుందనే వాస్తవాన్ని యువత గ్రహించాలన్నారు. చదివిన చదువకు తగిన ఉద్యోగం దొరక్కపోతే, తాము బాధపడటమే గాక, కుటుంబం కూడా వేదన అనుభవిస్తుందనే నిజాన్ని యువత గుర్తించాలన్నారు. యువత జీవితాలు బాగుండాలంటే, రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులు.. పేరుపొందిన కంపెనీలు, సంస్థలు తరలిరావాలన్నారు. అప్పుడే రాష్ట్రంలోని యువతకు ఉపాధి లభిస్తుందని, తద్వారా రాష్ట్రం కూడా అభివృద్ధి చెంది, ప్రజలకు ఆదాయం సమకూరుతుందన్నారు. ఆ విధంగా భవిష్యత్ ను ముందే ఆలోచించే నేర్పు, దూరదృష్టి కలిగిన నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటేనే మనం అనుకున్నవి సాధ్యమవుతాయన్నారు. అలాంటి నాయకుడు కూటమిప్రభుత్వాన్ని సమర్ధవంతంగా నడుపుతూ, చిన్నారులు మొదలు అన్నివర్గాల వారి సంతోషం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నాడని పుల్లారావు పేర్కొన్నారు. తాత్కాలిక ప్రయోజనాలు, భావోద్వేగాలకు అతీతంగా యువత రాష్ట్రశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిఅభ్యర్థిని గెలిపించాలని ప్రత్తిపాటి కోరారు. పట్టణంలోని ప్రసన్న లక్ష్మి విద్యాలయం, బి.ఆర్.ఐ.జి పాఠశాల, నిఖిల, రోహిణి డిగ్రీ కళాశాలలు, మోడ్రన్ కళాశాల, ఏ.ఎంజీ విద్యా సంస్థల్లోని వారిని కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతు తెలపాలని పుల్లారావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, నెల్లూరి సదాశివరావు, మద్దుమాల రవి, నరసింహారావు మాస్టర్, ఇనగంటి జగదీష్, బీజేపీ, టీడీపీ నాయకులు తదితులున్నారు.